



EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
సోమవారం
10-11-2025
పేజీలు: 02


# ప్రముఖ కవి అందెశ్రీ ఇకలేరు

'జయ జయహే తెలంగాణ' అంటూ తెలంగాణకు రాష్ట్రీయ గీతాన్ని అందించిన గొంతు మూగబోయింది. 'జనజాతరలో మన గీతం జయకేతనమై ఎగరాలి' అని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గొంతు ఈరోజు ఊపిరిని వదిలేసింది. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) కన్నుమూశారు. ఆయన ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఈ క్రమంలోనే కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ(సోమవారం) తుది శ్వాస విడిచారు. ఈరోజు ఉదయం7:25 నిమిషాలకు మరణించినట్లు గాంధీ ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు.

**అందెశ్రీ ప్రస్థానం ..**

- 1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు.
- అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య.
- అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.
- జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం రచించారు.
- తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు.
- ఇటీవల రూ.కోటి పురస్కారం తెలంగాణ ప్రభుత్వం అందించింది.
- కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.
- అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట.
- 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం పొందారు.
- 2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ సాధించారు.
- 2015లో దాశరథి సాహితీ పురస్కారం అందుకున్నారు.
- 2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం తీసుకున్నారు.
- 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం సాధించారు.
- 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం పొందారు.
- లోక్ నాయక్ పురస్కారం అందుకున్నారు.

**అధికారిక లాంఛనాలతో అందెశ్రీ అంత్యక్రియలు**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రజాకవి, ప్రకృతి కవిగా సుప్రసిద్ధులైన అందెశ్రీ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను గాంధీ దవాఖానకు తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉదయం 7.25 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. 64 ఏండ్ల అందెశ్రీ 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా రేబర్తిలో జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. మాయమైపోతున్నడమ్మో గీతంతో గుర్తింపు తెచ్చుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించింది.

**అందెశ్రీ మృతిపై తెలంగాణ మంత్రుల సంతాపం**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై తెలంగాణ మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. ఈ మేరకు మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు.

**అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

**అందెశ్రీ మృతికి భట్టి విక్రమార్క సంతాపం**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మల్లు భట్టి విక్రమార్క ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త: మంత్రి తుమ్మల**

ప్రముఖ కవి రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త అందెశ్రీ మరణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**అందెశ్రీ మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తనకు అత్యంత ఆప్తుడని.. ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ప్రశంసించారు. ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.




## ఒక్కొక్కరికి రెండు వేల డాలర్లు

పలు ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తుండడాన్ని అక్కడి న్యాయస్థానాలు వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ తీరుపై అమెరికా న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలవుతున్నాయి. కోర్టుల్లో ట్రంప్‌నకు వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నాయి. అధ్యక్షుడి అధికారాలపై అమెరికా సుప్రీంకోర్టు కూడా సందేహాలు వ్యక్తం చేసింది. దీంతో డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదంతా చాలా హాస్యాస్పదంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు.



## అనవసరంగా ఆ హీరోయిన్‌కు నాకు లింక్ పెట్టారు


డిఫరెంట్ కథలను తెరకెక్కిస్తూ దర్శకుడిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు రవిబాబు. సీనియర్ నటుడు దివంగత చలపతిరావు తనయుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన రవిబాబు నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నాడు. కెరీర్ స్టార్టింగ్ లో తండ్రిలానే విలన్ పాత్రలతో మెప్పించాడు. ఆ తర్వాత అమెరికా వెళ్లి దర్శకత్వంలో శిక్షణ తీసుకున్నాడు. అల్లరి నరేష్ హీరోగా పరిచయం చేస్తూ అల్లరి అనే సినిమా చేశారు రవిబాబు. ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఆతర్వాత వరుసగా అమ్మాయిలు అబ్బాయిలు, సోగ్గాడు, పార్టీ అనే సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు రవిబాబు. కాగా పార్టీ సినిమా తర్వాత తన పంథా మార్చుకున్న ఈ టాలెంట్ డైరెక్టర్ హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్స్ వైపు టర్న్ అయ్యారు.రవిబాబు వరుసగా పూర్ణతో సినిమాలు చేయడంతో ఈ ఇద్దరి మధ్య ఎఫైర్ ఉందని జోరుగా ప్రచారం జరిగింది. పూర్ణ పెళ్లి ముందు వరకు ఈ వార్తలు వైరాల్ అవుతూనే ఉన్నాయి. వీటి పై గతంలో రవిబాబు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యవహారం పై అసలు విషయం చెప్పకొచ్చారు. పూర్ణతో వరుసగా సినిమాలు చేయడం వల్లే ఈ వార్తలు పుట్టుకొచ్చాయని అన్నారు రవిబాబు. బ్యాక్ టు బ్యాక్ ఆమెతో సినిమాలు చేయడం వల్లే మా ఇద్దరి మధ్య ఎదో జరుగుతుందని అంతా అనుకున్నారు. పైగా మీడియా దాన్ని పదే పదే స్ప్రెడ్ చేయడంతో ఈ రూమర్ ఎక్కువగా వినిపించింది. ఆమె ఎక్కడో కేరళలో పుట్టింది అనవసరంగా ఆమెకు నాకు లింక్ పెట్టారు. నా పరంగా కథకు , పాత్రకు సెట్ అయ్యే హీరోయిన్స్ ను ఎంపిక చేసుకుంటాను. అవును సినిమాకు ఆమె పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని ఆమెను ఎంపిక చేశాను. చాల చాలా హార్డ్ వర్కర్, డెడికేషన్‌తో పని చేస్తుంది. వన్ మోర్ అడగడానికి నేనే భయపడతాను. అంతటి డెడికేషన్‌తో, కాన్‌సన్‌ట్రేషన్‌తో పని చేస్తుంది. ఇప్పుడు నేను రష్ అనే సినిమా చేస్తున్నా.. ఆమె ఫైట్స్ చేస్తే ఆమెనే హీరోయిన్ గా తీసుకుంటా కానీ ఆమె మంచి డాన్సర్ కాబట్టి.. ఫైట్స్ పెద్దగా చేయలేదు అని రవిబాబు చెప్పకొచ్చారు. దాంతో ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



## హెల్మెట్ లేనందుకు రూ.20 లక్షల జరిమానా

మనదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలు.. బైకర్లు హెల్మెట్ ధరించాలనే నిబంధనను తప్పనిసరి చేశాయి. హెల్మెట్ పెట్టుకోకుండా బండి నడిపితే భారీ జరిమానాలు విధిస్తున్నాయి. వెయ్యి రూపాయల నుంచి ఐదు వేల వరకు ట్రాఫిక్ పోలీసులు చలానా విధిస్తున్నారు. అయితే ఉత్తరప్రదేశ్‌లో ఒక వ్యక్తికి హెల్మెట్ పెట్టుకోనందుకు ఏకంగా 20 లక్షల రూపాయల ఫైన్ పడింది. ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముజఫర్ నగర్‌లోని నాయి మండి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని గాంధీ కాలనీలో నవంబర్ 4న ఒక వ్యక్తి హెల్మెట్ లేకుండా బైక్ నడపడంతో అతడికి చలానా జారీ అయింది. హెల్మెట్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు లేకపోవడంతో పోలీసులు అతడికి జరిమానా విధించారు. అయితే చలానా కాపీని చూసి ఆశ్చర్యపోవడం అతడి వంతైంది. ఎందుకంటే పోలీసులు విధించిన ఆ చలాన్ మొత్తం 20.74 లక్షల రూపాయలు. అంత జరిమానా విధించడం చూసి అందరూ షాకయ్యారు. ఈ చలాన్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వగానే ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. భారతీయ రోడ్లపై ఒక వ్యక్తి బైక్ నడపాలంటే కనీసం కోటీశ్వరుడు అయ్యి ఉండాలా అని ఒకరు ప్రశ్నించారు. లగ్జరీ కారుకు కూడా ఇంత భారీ జరిమానా విధించరు అని మరొకరు కామెంట్ చేశారు. ఇది పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు స్పందించారు. చలానా నింపేటపుడు పోలీస్ ఇన్‌స్పెక్టర్ చేసిన తప్పిదం వల్లే అలా జరిగిందని స్పష్టతనిచ్చారు. ఆ తర్వాత చలాన్ మొత్తాన్ని రూ.4,000 కు తగ్గించారు.

## వీధి కుక్కల నియంత్రణకు నడుం బిగించిన జీహెచ్ఎంసీ



తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల కుక్కల దాడులు పెరగడంతో.. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ చర్యలు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండటం విశేషం. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాల మేరకు.. వెటర్నరీ విభాగం సిబ్బంది వీధి కుక్కలను పట్టుకునేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించారు. ఈ డ్రైవ్‌ను ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించి అమలు చేస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభమైన తొలి రోజునే, నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల చుట్టు పక్కల ఏరియాల్లో ఏకంగా 277 వీధి కుక్కలను విజయవంతంగా పట్టుకున్నారు. ఆసుపత్రులలో రోగులు, సందర్శకులు ఎక్కువగా ఉంటారు కాబట్టి.. ఈ ప్రాంతాలకు ముఖ్య ప్రాధాన్యత ఇచ్చారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ.. ప్రజల భద్రతను, ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ డ్రైవ్‌ను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆసుపత్రుల వద్ద కుక్కలు తిరగడం వల్ల పరిశుభ్రత లోపించడంతో పాటు.. రోగులకు ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నారు. పట్టుకున్న ఈ వీధి కుక్కలను కేవలం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించడం కాకుండా.. వాటి సంఖ్యను శాస్త్రీయ పద్ధతిలో నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పట్టుకున్న కుక్కలన్నింటికీ స్టెరిలైజేషన్ లేదా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. ఈ పద్ధతిని యానిమల్ బర్త్ కంట్రోల్ (ABC) కార్యక్రమం అని కూడా అంటారు. దీనివల్ల వాటి సంఖ్య పెరగకుండా నివారించవచ్చు. శస్త్రచికిత్స పూర్తయిన తర్వాత వాటిని జంతు సంరక్షణ కేంద్రాలకు తరలిస్తారు. తిరిగి.. వాటికి టీకాలు ఇచ్చి, కొద్ది రోజుల పర్యవేక్షణ తర్వాత మాత్రమే పట్టుకున్న ప్రాంతంలోనే సురక్షితంగా విడిచిపెడతారు. కమిషనర్ ఆర్వీ కర్ణన్ నగర ప్రజలకు భరోసా ఇస్తూ.. తొలి దశలో ఆసుపత్రులు, క్రీడా ప్రాంగణాలు, రవాణా కేంద్రాలపై దృష్టి సారించామని తెలిపారు. తదుపరి దశలో పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లు వంటి ముఖ్యమైన పబ్లిక్ ప్రదేశాలు.. అలాగే పార్కులు, మార్కెట్ ప్రాంతాలలో కూడా ఈ డ్రైవ్‌ను కొనసాగిస్తామని ప్రకటించారు.



## మరో స్పెషల్ సాంగ్‌లో తమన్నా

మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో "మన శంకర వరప్రసాద్ గారు" అనే ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుంది. ఈ సినిమాలో మరో హీరో వెంకటేష్ కనిపించబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. ఐతే, తాజాగా ఈ సినిమా గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ను డిజైన్ చేశారు. ఈ సాంగ్ కోసం తమన్నాను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. కమర్షియల్ ఎలిమెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని అనిల్ రావిపూడి ఈ సాంగ్ ను పెట్టాడట. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. 'ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని.. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది' అని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. ఇక సాహు గారపాటి, సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తారని చిరు తెలిపారు. ఈ సినిమాలో నయనతార కథానాయికగా నటిస్తోంది.

## 2 నెలల చిన్నారిని ట్రాక్టర్ టైర్ల కింద విసిరేసిన తల్లి

కన్న పేగు బంధానికి మాయని మచ్చ తెచ్చిన ఒక దారుణ ఘటన తెలంగాణలోని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. భర్తపై ఉన్న కోపంతో .. డబ్బుల విషయంలో చోటు చేసుకున్న గొడవతో రగిలిపోయిన ఒక తల్లి, ఏకంగా తన రెండు నెలల పసికందును చెత్త ట్రాక్టర్ టైర్ల కిందకు విసిరేసి.. హత్యాయత్నం చేయాలని చూడటం స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన సంధ్య అనే మహిళకు రెండు నెలల క్రితమే బిడ్డ జన్మించింది. సంధ్య భర్త స్వామి గ్రామంలోని చెత్త సేకరించే ట్రాక్టర్‌పై అవసరం నిమిత్తం కొద్దిరోజులు కూలీ పని చేశాడు. శనివారం ఉదయం సంధ్య, తన భర్త చేసిన పనికి సంబంధించిన కూలీ డబ్బులు ఇవ్వాలని పట్టుబట్టింది. స్వామి డబ్బులు ఇవ్వకపోవడంతో.. సంధ్య నేరుగా చెత్త బండి సిబ్బంది వద్దకు వెళ్లి గొడవ పెట్టుకుంది. సిబ్బంది తాము డబ్బులు ఇవ్వలేమని, గ్రామ పంచాయతీ నుంచి ఇస్తారని చెప్పడంతో సంధ్య ఆత్మాగ్రహానికి లోనైంది.

# బడ్జెట్ ధరలో.. హీరో ఎక్స్‌ట్రీమ్ 125R డ్యూయల్-ఛానల్ ABS విడుదల


హీరో కంపెనీకి చెందిన బైకులు మార్కెట్‌లో ఎల్లప్పుడూ మంచి డిమాండ్‌లో ఉంటాయి. ప్రత్యేకంగా స్పోర్టీ లుక్ కారణంగా యూత్ మధ్య ఎక్కువగా పాపులర్ అవుతున్నాయి. తాజాగా, హీరో మోటోకార్ప్ తన పాపులర్ మోటార్‌సైకిల్ Xtreme 125R యొక్క కొత్త వేరియంట్‌ను భారతదేశంలో విడుదల చేసింది. కొత్త బైక్ ఎక్స్-షోరూమ్ ధర ₹1.04 లక్షలు. ఇది అనేక కొత్త ఫీచర్స్, కలర్ ఆప్షన్స్ తో అందుబాటులో ఉంది, కానీ ఇంజిన్‌లో ఎటువంటి మార్పు చేయలేదు.డిజైన్ మరియు ఫీచర్స్:Xtreme 125R కొత్త స్పోర్టీ డిజైన్‌తో వచ్చినది. కంపెనీ మూడు కొత్త పెయింట్ స్కీమ్‌లను పరిచయం చేసింది: బ్లాక్ పెర్ల్ రెడ్, బ్లాక్ మ్యాట్ షాడో గ్రే, బ్లాక్ లీఫ్ గ్రీన్. ఈ కలర్స్ కొత్త గ్రాఫిక్స్‌తో కలసి బైక్‌ను మరింత స్టైలిష్, ప్రీమియం లుక్ ఇస్తాయి.Hero Xtreme 125R కొత్త రైడ్-బై-వైర్ థ్రోటిల్ సిస్టమ్ తో వస్తుంది. దీని ద్వారా రైడర్‌లు పవర్, రోడ్, ఎకో అనే మూడు రైడింగ్ మోడ్‌లను ఎంచుకోవచ్చు. ఈ మోడ్‌లను కలర్ LCD స్క్రీన్ ద్వారా సులభంగా నియంత్రించవచ్చు, ఇది Glamor X వేరియంట్‌లో కూడా అందుబాటులో ఉంది.భద్రతా పరంగా, ఇది డ్యూయల్ డిస్క్ బ్రేక్‌లు మరియు డ్యూయల్-చానల్ ABS కలిగి ఉన్న హీరోయిన్ Xtreme 125R శ్రేణిలోని మొదటి బైక్. ఇది రైడ్ నందు నియంత్రణను మరియు భద్రతను గణనీయంగా పెంచుతు ⋆ఇంజిన్ స్పెసిఫికేషన్స్:Hero Xtreme 125R 124.7cc సింగిల్-సిలిండర్, ఎయిర్-కూల్డ్ ఇంజిన్ తో పనిచేస్తుంది. ఇది 11.5 hp పవర్ మరియు 10.5 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇంజిన్ 5-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జోడించబడింది. కంపెనీ ఈ బైక్‌ను స్పోర్టీ కమ్యూటర్ సెగ్మెంట్ కోసం రూపొందించింది, అంటే రోజువారీ వాడుకలో కూడా స్పోర్టీ రైడ్ అనుభూతి పొందగలుగుతుంది.



# పగలు మద్యం తాగితే భారీ జరిమానా –కొత్త చట్టం అమల్లో!

'పట్టపగలే మద్యం సేవిస్తున్నారా? అయితే జాగ్రత్త!' — థాయ్‌లాండ్ ప్రభుత్వం కొత్త నిబంధనలను అమలు చేసింది. పగటి సమయాల్లో మద్యం సేవించడం లేదా విక్రయించడం నిషేధించబడింది. ఈ నియమాలు ఉల్లంఘించినవారికి 10,000 బాత్ (సుమారుగా రూ.27,500) వరకు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించబడుతుంది.రాష్ట్రంలోని అధికారిక వర్గాల ప్రకారం, ఉదయం 2 గంటల నుండి మధ్యాహ్నం 5 గంటల వరకు మద్యం సేవించడం, విక్రయించడం పూర్తి నిషేధం. ఈ చర్యల ద్వారా సామాజిక సమస్యలు, రోడ్డు ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలను తగ్గించడం ప్రధాన లక్ష్యం.నవీకృత చట్టంపై పర్యాటకులు కొంత అసౌకర్యం వ్యక్తం చేస్తున్నారు. మద్యం వినియోగం పర్యాటక రంగంలో సాధారణమే. అయినప్పటికీ, థాయ్‌లాండ్ ప్రభుత్వం స్పష్టం చేసింది — ఈ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. స్థానిక పోలీసు మరియు మునిసిపల్ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పరచి రెస్టారెంట్లు, బార్లు, పబ్‌స్‌లలో తనిఖీలు నిర్వహిస్తారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా మద్యం సేవనాన్ని గుర్తించి చర్యలు తీసుకుంటారు.థాయ్‌లాండ్ తీసుకున్న ఈ కఠిన చర్యలు ఆసియా దేశాల్లో మద్యం నియంత్రణకు ఉదాహరణగా నిలుస్తున్నాయి.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. రేపే పోలింగ్.. భారీ ఏర్పాట్లతో అధికారులు సిద్ధం




జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం రేపు (నవంబర్ 10, 2025) పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మొత్తం 4,01,365 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు 2060 మంది సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు.
పోలింగ్ కోసం 407 పోలింగ్ స్టేషన్లను అధికారులు ఏర్పాటు చేశారు. వీటిలో 226 స్టేషన్లను క్రిటికల్‌గా గుర్తించి, వాటి వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. పారామిలిటరీ బలగాలతో బందోబస్తును మరింత బిగుతు చేశారు. అదనంగా, 139 ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో నిఘాను పటిష్టం చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గందరగోళం లేకుండా చూసేందుకు GHMC కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తారు. ఓటర్ల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిగి, అదే రోజు ఫలితాలు వెల్లడవుతాయి. ఈ ఎన్నికల ఫలితం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అభ్యర్థులు, ఓటర్లు, అధికారులు అందరూ ఈ ఎన్నికల కోసం పూర్తి సన్నద్ధతతో ఉన్నారు. జూబ్లీహిల్స్ ఓటర్లు రేపు తమ ఓటుతో భవిష్యత్తును నిర్ణయించనున్నారు.

# సీఎం రేసులో ఉన్నది ఒక్కరు కాదు ఇద్దరు

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి




తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ప్రస్తుతం ఒకరిపై ఒకరు విమర్శలతో వేడెక్కుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించడంతో పాటు.. కాంగ్రెస్ పార్టీలోని ముఖ్యమంత్రి రేసుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై దృష్టి సారించడం ప్రధానాంశంగా చెప్పుకోవచ్చు. నిన్నటిదాకా భట్టి విక్రమార్క మాత్రమే సీఎం రేసులో ఉండేవారు. ఇప్పుడు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిత్వ పోటీలో ఉన్నారని జగదీశ్ రెడ్డి అనడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీలో సీఎం పదవి కోసం అంతర్గతంగా పోరాటం జరుగుతుందనే విషయాన్ని జగదీశ్ రెడ్డి ఈ వ్యాఖ్యల ద్వారా బహిరంగంగా ప్రకటించారు. రేవంత్ రెడ్డి దగ్గరివాళ్లు చెప్పినా వినే పరిస్థితిలో లేరని.. ప్రశ్నిస్తే 'పాలన మీరే చేయండి' అంటూ ఎదురుదాడికి దిగుతున్నారని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. అలాంటప్పుడు రేవంత్ రెడ్డి అధికారం నుంచి దిగిపోవాలని, ఆయన కంటే ఎవరైనా బాగానే పాలన చేస్తారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రెస్‌క్లబ్‌ను 'పబ్'లా కనిపిస్తోందని విమర్శించి.. స్టార్ హోటల్‌లో 'మీట్ ది ప్రెస్' పెట్టడంపై జగదీశ్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రేవంత్ రెడ్డి సర్పంచ్ ఎన్నికలకు తిరిగినట్లు జూబ్లీహిల్స్ సందుసందుకు తిరుగుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనల్లో.. రూ. 3 వేల కోట్లతో ఉస్మానియా అభివృద్ధి, 100 ఎకరాల్లో హైకోర్టు నిర్మాణం, ఆర్టీసీకి రూ. 7 వేల కోట్ల లాభం, 60 వేల ఉద్యోగాలు.. అన్నీ అబద్ధాలే అని జగదీశ్ రెడ్డి కొట్టిపారేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలు ఒక్క నోటిఫికేషన్ అయినా వచ్చిందా..? అని ప్రశ్నించారు. నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ధర్నాలు చేస్తే కేసులు పెట్టి జైళ్లపాలు చేశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నిరుద్యోగులు నామినేషన్లు వేసి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ప్రచారం చేస్తున్నారని జగదీశ్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి 'కమాండ్ కంట్రోల్, కాళేశ్వరం' కడితే ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్నించడంపై..'నీ నౌకరే (ఉద్యోగి) అందులో చేస్తున్నావు కదా' అని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. పీజేఆర్‌ను చంపిందే కాంగ్రెస్ పార్టీ .. పీజేఆర్ కుటుంబానికి రాజకీయాల్లో స్థానం లేకుండా చేసింది నువ్వు అని రేవంత్ రెడ్డిని విమర్శించారు. 'ఇంత ప్రేమ ఉంటే, ఆ కుటుంబానికి సీటు ఎందుకు ఇవ్వలేదు.. అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి 'మా చంద్రబాబు, మా వైఎస్సార్' అని మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందని.. 2004 నుంచి 2014 వరకు స్వర్ణయుగం అన్నప్పుడు.. ఆకలిచావులు మీ జిల్లాల్లో కూడా ఉన్నాయని జగదీశ్ రెడ్డి తిప్పికొట్టారు.

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ: ముగిసిన ప్రచారం, గెలుపు పోటీ ఘర్షణ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం ముగిసింది. కొన్ని రోజులుగా గల్లీగల్లీలో మైకులు గట్టిగా గుద్దుతూ, మోసం చేయలేని ఎలాంటి సందేశాలను విరిచిన నేతలు ఇప్పుడు మౌనంగా ఉన్నారు. ఇన్ని రోజులుగా నేతల ప్రసంగాలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో వేడెక్కిన జూబ్లీహిల్స్ ఇప్పుడు కాస్త ఊరట పొందుతోంది.ఈ ఉప ఎన్నిక మూడు ప్రధాన పార్టీలకు అత్యంత ప్రాధాన్యత కలిగింది. అందుకే ప్రతి పార్టీ కీలక నేతలను పూర్తిగా మకాం వేసి, మొదటి రోజ , చివరి రోజ వరకు పర్వాలేదని జూబ్లీహిల్స్‌లోనే ప్రచారం చేశారు. ప్రతి గల్లీని తిరిగారు, ప్రతి ఓటర్‌ను టచ్ చేశారు, ఎట్టి పరిస్థితుల్లో తమకు ఓట్లు రావాలని పూర్తి ప్రయత్నాలు చేశారు.ప్రతిపక్షాలపై స్పెషల్ ఫోకస్ పెట్టి గల్లీలకు హామీలు ఇచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హామీలను ప్రకటించింది.

# అద్దె పేరుతో దిగి.. గోడకు కన్నం వేసి

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో దొంగల ముఠా మరోసారి రెచ్చిపోయింది. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత పకడ్బందీగా ప్రణాళిక వేసి.. ఓ నగల దుకాణం గోడకు కన్నం వేసి ఏకంగా 15 కిలోల విలువైన వెండి ఆభరణాలు, సామగ్రిని ఆగంతకులు దోచుకెళ్లారు. అద్దె పేరుతో పక్క దుకాణంలో దిగి ఆ తర్వాత పకడ్బందీగా చేసిన భారీ చోరీ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం.. మోతుకూరి సోమేశ్వర్ అనే వ్యక్తి బౌరంపేట కీర్తిహోమ్స్‌లో నివాసం ఉంటున్నాడు. ఆయన తన ఇంటికి సమీపంలోని పెట్రోల్‌బంక్ ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని సోమేశ్వర జ్యువెలరీ పేరుతో దుకాణం నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 8.45 గంటలకు సోమేశ్వర్ దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం ఆయన వద్ద పనిచేసే అరుణ్ కుమార్ షాపు తెరవడానికి రాగా.. లోపల దృశ్యం చూసి షాక్ అయ్యాడు. దుకాణం లోపలి గోడకు పెద్ద రంధ్రం చేసి ఉంది. అంతేకాకుండా, షోకేసులలో ఉంచిన సుమారు 15 కిలోల వెండి ఆభరణాలు, ఇతర వెండి వస్తువులు కనిపించకపోవడంతో వెంటనే యజమానికి సమాచారం అందించాడు. కాగా, దొంగలు ఈ చోరీని అత్యంత పకడ్బందీగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. వారి దుకాణానికి పక్కనే ఉన్న పూజా స్టోర్ షట్టర్‌ను వారం రోజుల క్రితమే మూసివేశారు. రెండు రోజుల ముందు.. ఒక అగంతకుడు వచ్చి ఆ పక్క షట్టర్‌ను అద్దెకు తీసుకుంటానని చెప్పి, యజమానికి అడ్వాన్స్‌గా రూ.10 వేలు కూడా ఇచ్చాడు. సరిగ్గా అదే పక్క దుకాణం నుంచి గోడకు కన్నం వేసి, దొంగలు తమ పని కానిచ్చారు. ఈ విధానం చూస్తుంటే.. దొంగల ముఠా ఆ ప్రాంతంలో కనీసం వారం రోజుల ముందే రెక్కీ నిర్వహించి, ఈ దొంగతనానికి పథకం రచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దొంగలు ఎంత పకడ్బందీగా వ్యవహరించారంటే.. చోరీ అనంతరం దుకాణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల డీవీఆర్, హార్డ్‌డిస్క్‌లను కూడా తమతో తీసుకెళ్లారు. దీంతో దొంగతనానికి సంబంధించిన ఎలాంటి ఫుటేజీ దొరకకుండా జాగ్రత్త పడ్డారు. ఘటన గురించి తెలుసుకున్న వెంటనే మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి, డీఐ బాల్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి సాక్ష్యాలను సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆ పక్క షట్టర్‌ను అద్దెకు తీసుకున్న వ్యక్తి కోసం, దుండగుల కోసం దర్యాప్తు ముమ్మరం చేశారు.





# హైదరాబాద్‌లో సైబర్ మోసాల మోత



హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ప్రజల ఆశ, భయాన్ని ఆసరాగా చేసుకుని జరుపుతున్న మోసాల కారణంగా నగరవాసులు సగటున రోజుకు రూ.1 కోటి నష్టపోతున్నారని పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. ఈ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా పోలీసు శాఖ 'జాగృత్ హైదరాబాద్ — సురక్షిత్ హైదరాబాద్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఆదివారం నాడు డీజీపీ బి. శివధర్ రెడ్డితో కలిసి కమిషనర్ సజ్జనార్ ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'సైబర్ సింబా' లోగో, క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించి, వాలంటీర్లకు బ్యాడ్జీలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. గత దశాబ్ద కాలంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ఇది ఇప్పుడు ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వీయ అవగాహనతోనే ఈ నేరాలను అరికట్టగలమని, అందుకే తెలంగాణ వ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. "నేరగాళ్లు వ్యక్తుల సంపద, వయసు, చిరునామా వంటి వివరాలు సులభంగా సేకరించి ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా ఒంటరిగా ఉండే మహిళలు, వృద్ధులు, గృహిణులను లక్ష్యంగా చేసుకుని, వారిని భయపెట్టి డబ్బులు కాజేస్తున్నారు" అని ఆయన వివరించారు. ప్రతి ఇంట్లో సైబర్ మోసాలపై అవగాహన ఉన్న ఒక్క 'సైబర్ సింబా' ఉన్నా, సమాజం మొత్తం సురక్షితంగా ఉంటుందని డీజీపీ అన్నారు. ఈ ఉద్యమంలో యువత, విశ్రాంత ఉద్యోగులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేరాలను నిరోధించేందుకు 'సైబర్ పెట్రోలింగ్' కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ, అనుమానాస్పద కాల్స్, లింకులు, యాప్‌లను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.

# శక్తివంతమైన SUV + అద్భుతమైన డీల్స్!

కొత్త SUV కొనుగోలు చేయాలనుకుంటున్నవారికి, Mahindra Scorpio Classic ఇప్పుడు ప్రత్యేక ఆఫర్‌తో అందుబాటులో ఉంది. నవంబర్ 2025లో కంపెనీ ఈ ప్రసిద్ధ SUVపై రూ.25,000 వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది.ఈ ఆఫర్ పరిమిత సమయం వరకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది మరియు దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన డీలర్‌షిప్‌లలో వర్తిస్తుంది. మొత్తం డిస్కౌంట్‌లో రూ.10,000 వరకు నగదు తగ్గింపు మరియు రూ.15,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి, కాబట్టి మొత్తం పొదుపు రూ.25,000 వరకు చేరవచ్చు. వేరియంట్ లేదా డీలర్ స్థానాన్ని బట్టి ఈ తగ్గింపు కొద్దిగా భిన్నంగా ఉండవచ్చు.Scorpio Classic తన బాడీ, శక్తివంతమైన ఇంజిన్ మరియు బలమైన రహదారి ప్రదర్శనతో SUV ప్రియులకి ప్రత్యేక ఆకర్షణను ఇస్తుంది. ఈ SUV 2.2-లీటర్ mHawk డీజిల్ ఇంజిన్‌తో వస్తుంది, ఇది 132 bhp శక్తి మరియు 300 Nm టార్క్‌ని అందిస్తుంది. గేర్ బాక్స్ 6-స్పీడ్ మాన్యువల్.ఫీచర్లలో 9-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ప్రీమియం ఫాబ్రిక్ సీట్లు, వెనుక పార్కింగ్ కెమెరా, యు-సెన్సార్‌లు, డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, ABS వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. కొత్త సస్పెన్షన్ సెటప్ SUV రైడ్ క్వాలిటీని మెరుగుపరుస్తుంది, మరియు నగర డ్రైవ్ కోసం కూడా చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.
⋆Scorpio Classic ప్రస్తుతం రెండు వేరియంట్లలో లభిస్తుంది

# నాకు ఆ రెండూ ఇష్టమే: కంగనా రనౌత్

హీరోయిన్ కంగనా రనౌత్ సోషల్ మీడియాలో ఎప్పుడూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటుంది. ఇదే క్రమంలో తాజాగా కంగనా రనౌత్ తన ఫాలోవర్స్‌తో ముచ్చటిస్తూ.. కొన్ని ప్రశ్నలకు ఆసక్తికర సమాధానమిచ్చింది. ఓ నెటిజన్ కంగనా రనౌత్ ను ప్రశ్నిస్తూ.. 'మీకు రాజకీయాలు ఇష్టమా ? లేక, సినిమాలు ఇష్టమా ?' అని అడిగారు. ఈ ప్రశ్నకు కంగనా రనౌత్ సమాధానమిస్తూ.. 'మనకు ఒకటే నచ్చాలని లేదు కదా. కాలం మారేకొద్దీ ఇష్టాలు మారతాయి. ప్రతి కొత్త విషయం మనకు ఓ పాఠం నేర్పుతుంది. నాకు రెండు ఇష్టమే' అని కంగనా తెలిపింది. మరో నెటిజన్ ప్రస్తుతం మీరు ఓన్ చేస్తున్న మీ తదుపరి ప్రాజెక్ట్ ఏంటి ? అని అడగగా.. కంగనా రనౌత్ మాట్లాడుతూ.. 'ఓ కథ పై వర్క్ జరుగుతుంది. వచ్చే ఏడాదిలో ఆ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుంది' అని కంగనా క్లారిటీ ఇచ్చింది.

